కేసీఆర్ సార్ నా రోల్ మోడల్..

- ఆయన స్ఫూర్తితో నిరుపేదలకు సేవచేస్తా
- తెలంగాణ రాష్ట్ర మొదటి కమర్షియల్ పైలట్ సంజన తడకంటి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మాట్లాడుతున్న సంజన

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 8 : జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం దిశగా పయనించి ఉన్నత స్థాయికి చేరు కోవాలని తెలంగాణ రాష్ట్ర మొదటి కమర్షియల్ పైలట్ సంజన తడకంటి అన్నారు. శనివారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్య క్షుడు శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ సార్ 'నా రోల్‌మోడల్, స్ఫూర్తిప్రదాత'.. ఆయనకు జీవి తాంతం రుణపడి ఉంటా.! కేసీఆర్ ఆదర్శంగా తీసుకుని పేద ప్రజలకు సేవ చేస్తానన్నారు. గగనతలంతో తిరుగుతూ జై తెలంగాణ అనాలి అని కేసీఆర్ సార్ చెబుతూ నన్ను ప్రోత్సాహించారని అన్నారు. బీఆర్ఎస్ సహకారంతో పైలట్ శిక్షణ పూర్తి చేశానని తెలిపారు. గృహిణిగా ఉండే మహిళ మరింత బాధ్యతతో తన కుటుంబ పురోగతికి పిల్లల భవిష్య త్తుకు బాటలు వేస్తుందన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం తనకెంతో ఉపయోగపడిందన్నారు. పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డిహర్షవర్ధన్ రెడ్డిమాట్లాడుతూ మహి ళలు క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. ఏ రంగాన్ని ఎంచుకున్నా ఆ రంగంలో పురు షులకు మించి అంకితభావంతో పనిచేస్తూ రాణిస్తున్నారని తెలిపారు. మహిళా ఉపాధ్యా యునుల నిబద్ధతతో పనిచేస్తుండటంతోనే మెరు గైన ఫలి తాలు సాధిస్తున్నారని కొని యాడారు. అనంతరం 55మంది మహిళా ఉపాధ్యాయునులను సన్మానించారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, వాగ్దేవి విద్యా సంస్థల అధినేత విజేత వెంకట్‌రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షుడు శ్రీధర్, భూపతిసింగ్, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, మార్చి 8: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మహిళా కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వెంక ట్వేరమ్మ, పార్వతి, పుష్ప, సునీత, జీపీ కారోబార్ పోలప్ప, కనకప్ప, బాలకృష్ణ, ఉదయ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, మార్చి 8: మహి ళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య అన్నారు. శనివారం మండలంలోని మునిమో క్షంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గ్రామ మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యా క్షుడు రాములు, నాయకులు సలీం, మురళీ, రాములు, మునెయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా మండలంలో..

కృష్ణ, మార్చి 8: కృష్ణ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మారెమ్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహి ళలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం జస్వరాజ్, కార్యదర్శి శంకరమ్మ, అకౌంటెంట్ అశ్విని, కంపూటర్ ఆప రేటర్ మహేంద్ర, వీఏవో లక్ష్మి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, మార్చి 8: బీఆర్ఎస్ పట్ట ణాధ్య క్షుడు చిన్న హను మంతు ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తపస్ యూనియన్ ఆధ్వర్యంలో మక్తల్ జెడ్పీహెచ్ఎ స్‌లో ఎంఈవో అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయ కులు, ఉపాధ్యాయ సంఘాల నాయ కులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాయ్స్ జూనియర్ కళాశాలలో..

మహబూ బ్‌నగర్ అర్బన్, మార్చి 8: జిల్లా కేంద్రంలోని బాయ్స్ జూనియర్ కళాశాల మైదానంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని సుప్ర భాత్ హెల్త్ క్లబ్, బీవీపీ ఆధ్వర్యంలో శనివారం మహిళలను ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళ ప్రయా ణికులను ఆర్ఎం సంతో ష్‌కుమార్, బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మహిళలను సన్మానించారు.

మహిళాభివృద్ధితోనే దేశం పురోగతి

బాలానగర్, మార్చి 8: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో వివిధ వివిధ శాఖల అధికారులు, ఉద్యో గులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీవో విజయలక్ష్మి, రాజ శేఖర్, ఎస్సై లెనిన్, కస్తూర్బా విద్యాలయం ఎస్‌వో జ్ఞానేశ్వరి, మండల వైద్యా ధికారి కిషన్ గౌడ్‌వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ అశ్వి నీరెడ్డిని సన్మానించారు. స్థానిక బాలికల గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి, ఎస్సై లెనిన్, గురుకులం అధ్యాపకులు కేక్‌కోసి వేడుకలను నిర్వహించారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, మార్చి 8: మహిళలు, బాలికలపై హింసను ప్రభుత్వాలు అరికట్టాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. శనివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కళా భవన్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా మహి ళలతో కేక్‌కట్ చేయించారు. అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో దేవమ్మ, అలివేలు, అరుణ, శివలీల, నర్సమ్మ, మహేశ్, కేశ వులు, కృష్ణ తదితరులు ఉన్నారు.

మహిళల హక్కులకై పోరాటం చేయాలి

నారాయ ణపేట టౌన్, మార్చి 8 : మహిళలపై జరు గుతున్న వివక్షకు వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్రప హాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్‌పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాస హాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పారిశుధ్య కార్మికులకు సన్మానం

నారాయణపేట టౌన్, మార్చి 8 : మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని లయన్స్‌క్లబ్ మహిళా పారి శుధ్య కార్మికులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రఘుబాబు, కార్యదర్శి మహేశ్‌గౌడ్, కౌన్సిలర్లు సన్మానించారు. కృష్ణ గోకులం పాఠశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ సుదర్శన్ రెడ్డి మహిళా ఉపాధ్యా యులు, సిబ్బందికి సన్మానించారు. అదేవిధంగా తపస్ నాయకులు పలు వురు మహిళా ఉపా ధ్యా యులను సన్మానించారు.

నవాబుపేట మండలంలో..

నవా బ్‌పేట, మార్చి 8: మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ విభాగాల్లో పనిచేసిన మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇందిరా దేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరీదేవి, ఫోరం జిల్లా కార్యదర్శి వెంక టేశ్వరప్ప, నర్సింహులు, వేణునాథం, శివస్వామి, పండరీనాథ్, యాదయ్య పాల్గొన్నారు.

మహిళలు, బాలికల హక్కుల రక్షణ అందరి లక్ష్యం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 8: మహిళలు, బాలికల హక్కుల రక్షణ మనందరి లక్ష్యం కావాలని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులు, మహిళలు భయం లేకుండా ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొంటూ ముందుకు వెళ్లాలని కోరారు. చట్టాలు, భద్ర తకుర వైన, న్యాయపరమైన అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గి ఉండాలన్నారు. అమ్మాయిలు చదువుకుంటేనే అన్నివిధాలుగా సమాజా భివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సమాన హక్కులు, అవకాశాలు.. శక్తి ఈ ఏడాది నినాదమని పేర్కొన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయురాల్ల కు శాలువాలతో సత్కరించి వారితో కలిసి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచిపెట్టారు.

నారాయణపేట డిపోలో..

నారాయ ణపేట రూరల్, మార్చి 8 : పేట ఆర్టీ సీడి పోలో మహిళ దినోత్సవాన్ని డీఎం లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యో గులకు ఆటలపో టీలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కన బర్చిన ఉద్యో గులకు సన్మానించారు. కార్యక్రమంలో ఏఎం అలివేలమ్మ, చంద్రనాయక్, సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, మార్చి 8 : మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మహిళలు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అలాగే కన్మ నూర్, అప్పంపల్లి, పస్పుల, ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను, ఉద్యోగులను సన్మానించారు. యువక మండలి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, మార్చి 8: మండల కేంద్రంలోని వ్యాపార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో మహిళలందరూ పాల్గొని కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హైమావతి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యురాలు మాధవి, సరూప, స్వప్న, లక్ష్మి, శోభ, రాజేశ్వరి, తిరుపతమ్మ, విజయలక్ష్మి, చంద్రకళ, కవిత, స్రవంతి, లలిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పేటలో ర్యాలీలో పాల్గొన్న నాయకులు

పాలమూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ..

మహిళా అధ్యాపకులతో కేక్ కట్ చేయిస్తున్న విజేత వెంకట్‌రెడ్డి

బాలానగర్: మార్కెట్ చైర్‌పర్సన్ అశ్వినీరెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

మరికల్‌లో యువక మండలి ఆధ్వర్యంలో..

మక్తల్: మున్సిపాలిటీ కార్మికులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, మార్చి 8: మండలంలోని దాసర్ దొడ్డికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చాపల వెంకటప్ప మృతి చెదాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శనివారం ఉదయం వెంకటప్ప పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్త మృతి ఎంతో బాధ కలి గించిందని, బాధిత కుటుం బానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. చిట్టెం వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, పార్టీ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచిన్న తగాదాల్లో రాజీపడటమే ఉత్తమం

- జడ్చర్ల అదనపు కోర్టు జడ్జి మహ్మద్ ముదాసిర్
- జడ్చర్ల కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ • 585 కేసులు పరిష్కారం

మాట్లాడుతున్న జడ్చర్ల అదనపు కోర్టు జడ్జి మహ్మద్ ముదాసిర్

జడ్చర్ల టౌన్, మార్చి 8: చిన్నచిన్న తగాదాల్లో కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా రాజీ పడడమే ఉత్తమమని జడ్చర్ల అదనపు కోర్టు జడ్జి మహ్మద్ ముదాసిర్ అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల న్యాయసేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్ల కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇరుప క్షాల అంగీకారంతో రాజీ కుదుర్చుకొని కేసులను పరిష్కరించుకు నే దుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్‌అదాల త్‌లో ఇచ్చిన తీర్పు అంతిమంగా ఉంటుందని, దీనిపై అప్పీలు చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల కోర్టు పరిధిలోని సివిల్, క్రిమినల్, బ్యాంకు, అబ్కారీకి సంబం ధించిన మొత్తం 585 కేసులను పరిష్కరించారు. అదేవిధంగా రూ.15,50,450 నగదు రికవరీ, జరిమానాలు వసూల య్యాయి. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రామకృష్ణ, దీప్తి, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు జంగయ్య, లోక్‌అదాలత్ సభ్యులు ఇఫ్తెకారొద్దీన్, అబ్దుల్ కరీం, న్యాయవాదులు మాలిక్‌షా కీర్, తిరుపతి, మహేశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్, రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, పురుషోత్తం, ప్రశాంత్, పాండు, రాములు, సాహితి, ఎస్సై చంద్రమో హన్, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 17,254 కేసుల పరిష్కారం

మహబూ బ్‌నగర్, మార్చి 8: జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గంలో 17,254 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన కోర్టు న్యాయమూర్తి పాపిరెడ్డి తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కేసుల పరిష్కారం కోసం మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులో 6 బెంచీలను జడ్చర్ల కోర్టులో 1 బెంచీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆక్సిడెంట్, ప్రెలిగేషన్, సివిల్, క్రిమినల్, బ్యాంకు కేసులను కోర్టు న్యాయమూర్తులు రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తారని, అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. కార్య క్రమంలో వివిధ విభాగాల జడ్జిలు ఉన్నారు.

మహిళాభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మహిళా అధికారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 8: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని స్థానిక కేఎమ్మార్ ఫంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతి థిగా హాజరైమాట్లా డారు. అనంతరం 14 మంది లబ్ధిదారులకు కల్యా ణలక్ష్మి చెక్కులు, వడ్డీ లేని రుణాలకు సంబంధించి రూ.15లక్షల చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఎమ్మెల్యే దంప తులు మండల తాసీల్దార్ జయలక్ష్మి, ఎంఈవో ఉషారాణి, ఆర్పీలు, మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందిని పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నజీబ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్య క్షుడు కేశిరెడ్డి శ్రీనివా స్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా, నా క్లయింట్ అయిన ఎర్రవాప ఆంజనేయులు తండ్రి ఎర్రవాప బీరప్ప, నివాసం: ఇం.నెం.3-41, తాటికొండ గ్రామము, భూత్పూర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా మరియు పాలకొండ గ్రామ శివారు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ మరియు జిల్లాలో గల సర్వే నం.276/అ, ప్లాట్ నం.41 యొక్క విస్తీర్ణం 201.66 చ.గజములు. శ్రీనివాసులు తండ్రి బాలయ్య, గారి నుండి విక్రయ దస్తావేజు నెంబర్: 870/2023 ఖరీదు చేసి ఉన్నారు. ఇట్టి డాక్యుమెంట్‌కు లింక్ విక్రయ దస్తావేజు రిజిస్టర్డ్ నెం.7595/2018 లభ్యము లేదు, పోగొట్టుకు పోయినది అని తెలిపినారు. నా క్లయింట్ అయిన ఎర్రవాప ఆంజనేయులు తండ్రి ఎర్రవాప బీరప్ప, ఇట్టి ప్లాట్‌ను తనఖా చేసి రుణము తీసుకుంటున్నారు, ఇట్టి దానిపై ఎవరికి ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నట్లైతే ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపు వారి అభ్యంతరాలను తగిన ఆధారాలతో క్రింది అడ్రసుకు సంప్రదించగలరు. లేని పక్షములో షెడ్యూలు ఆస్తి వివాద రహితమైనదని భావించగలరు. ఆ తరువాత వచ్చు ఏలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు చెల్లనేరవు.

ఆస్తి షెడ్యూలు: పాలకొండ గ్రామ శివారు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ మరియు జిల్లాలో గల సర్వే నం.276/అ, ప్లాట్ నం.41 యొక్క విస్తీర్ణం 201.66 చ.గజములు.

ఈ ప్లాటు గల హద్దులు : తూర్పు : 30'.0" ఫీట్ల రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.36, **ఉత్తరం:** ప్లాటు నెం.40, **దక్షిణం:** ప్లాటు నెం.42.

తేది: 08-03-2025

V.VIGNANESHWARA SHARMA B.Sc., LL.B.,
Advocate, Office: H.No.7-5-24, Road No.1/B, Venkateshwara Colony,
Mahabubnagar. Cell No.9440295065

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినవి

నేను సకినా బేగం భర్త మహమ్మద్ గౌస్ పాషా, వయస్సు : 65 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం ఇం.నెం.7-2-6/F, న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా, తెలంగాణ. న్యూ ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ మండలం & జిల్లా తెలంగాణ వద్ద గల సర్వే నం.171 లోని ఓపెన్ ప్లాట్ నం.39 యొక్క ఒరిజినల్ సేల్ డీడ్ నెం.206/1991, తేది:29-01-1991 కి చెందిన డాక్యుమెంట్లను జిరాక్స్ కోసం నేను నా నివాసం నుండి రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్‌కు తీసుకు వెళ్తుండగా 24-10-2024 న దారి మధ్యలో నా కవర్‌తో పాటు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దిగువ తెలిపిన చిరునామాలో ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.
Cell:7013432649

PLOT FOR SALE
★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

WANTED
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

కనకయ్య(ఫైల్)

దేవరకద్ర, మార్చి 8: గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ యువకుడి మృతి చెందగా మరో యువకుడు త్రీవంగా గాయపడిన ఘటన మన్యంకొండ సమీపంలో కోటకదిర స్టేజీ వద్ద చోటుచేసుకున్నది. స్థానికల కథనం ప్రకారం.. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్‌నగర్‌కు చెందిన కనకయ్య(28), శివరాజ్ బైక్‌పై మన్యంకొండ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాత్రి నిద్ర చేసేందుకు దేవరకద్ర నుంచి శుక్రవారం రాత్రి 11:30 గటంల ప్రాంతంలో ఇంటి నుంచి బైకుపై వెళ్లారు. మన్యంకొండ సమీపంలోకి రాగానే కోటకదిర స్టేజీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బైకుపై ఉన్న కనకయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న మరో యువకుడు శివారాజ్‌కు త్రీవగా యాలయ్యాయి. 108లో దవాఖానకు తరలించగా.. అక్కడి పరిస్థితి విషమిం చడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబా ద్‌లోని ఉస్మానియా దవాఖానకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ఆటోలో నుంచి పడి మహిళ మృతి

దేవరకద్ర, మార్చి 8: మండలంలోని నార్లోనికుంటకు చెందిన ఓ మహిళ ఆటోలో నుంచి కింద పడి మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. దేవరకద్ర ఎస్సై నాగన్న కథనం ప్రకారం.. మండలంలోని నార్లోనికుంటకు చెందిన కురుమూర్తి, అనూష దంపతులు గ్రామం నుంచి హైదరా బాద్ వెళ్లేం దుకు ఆటోలో దేవరకద్రకు శనివారం సాయంత్రం వస్తుండగా.. ఆర్వోబీ వంతెన సమీపంలోకి రాగానే అనూష(26) ఆటోలో నుంచి కిందికి దూకింది. దీంతో ఆమె తలకు బల మైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం దేవరకద్ర పీహె చ్‌సీకి తీసుకురాగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

ఆటో బోల్తా: ముగ్గురికి గాయాలు

మూసాపేట, మార్చి 8: ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి గాయలైన ఘటన చోటుచేసుకున్నది. కామారెడ్డి జిల్లా పిచ్చి కొండ మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర్లు ట్రాలీ ఆటోలో కుటుంబ సభ్యులతోపాటు కలిసి కామారెడ్డి నుంచి కర్నూల్ వైపు వెళ్తున్నారు. మార్గమధ్యంలో మూసా పేట వద్ద జాతీయ రహదారి పైకి రాగానే ఆటో అదుపు తప్పి డీవైడర్ మధ్యలో బోల్తాపడింది. ఆటోలో ఉన్న వెంకటేశ్వర్లుతోపాటు మరో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవా ఖానకు తరలించినట్లు తెలిపారు.

విధి నిర్వహణలో ఆదర్శంగా నిలవాలి

- పేట ఎస్పీయోగేశ్ గౌతమ్

నారాయణపేట, మార్చి 8 : మహిళా పోలీసులు తమ విధి నిర్వహణలో గొప్పగా రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం పట్ట ణంలోని ఎస్పీ కార్యాలయంలో మహిళా పోలీసులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పురు షులతో పోటీపడి ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహి ళలు పనిచేయడం గొప్ప విషయమన్నారు. ఇంట్లో మహిళ బాగా చదివితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు.

కండీషన్‌లో ఉంచుకోవాలి..

పోలీసు వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ సూచించారు. శనివారం పట్ట ణంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో పెట్రోల్‌కార్స్, బ్లూకోట్స్ వాహనాలను, ఎస్‌హెచ్‌వో వాహనాలను ఆయన పరి శీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వాహనాలకు ఎలాంటి రిపేరు ఉన్నా వెంటనే చేయిం చుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీఎస్పీ లింగయ్య, ఆర్ఐ నర్సింహా, ఎమ్‌టీవో శివశంకర్, మహిళా ఎస్సైలు రేవతి, సునీత, గాయత్రి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మహిళలను విద్యకు దూరం చేసే సంస్కృతి కనిపిస్తోంది

- డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 8: దేశంలో మనువాద భావజాలంతో మహిళలను విద్యకు దూరం చేసే సంస్కృతి కనిపిస్తోందని డీటీఎఫ్ రాష్ట్ర అధ్య క్షుడు సోమయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో డెమో క్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా సదస్సు-అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనాభాలో సగమైన స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం విద్యతోనే సాధించబడాలన్నారు. నూతన విద్యావిధానంలో మహిళలకు స్వేచ్ఛ, స్వతంత్ర విద్య కన్పించడం లేదన్నారు. సావిత్రీబాయి పూలే స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటం చేశారన్నారు. పూలే స్ఫూర్తితో మనువాద భావా జాలానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలు పునిచ్చారు. డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తున్నాయని ఆరో పించారు. విద్య ప్రైవేటీకరణ, కార్పో రేటీకరణ, కాషా యానికి వ్యతిరేకంగా డీటీఎఫ్ పోరాడుతుందన్నారు. విద్యలో శాస్త్రీయ లౌకిక ప్రజాస్వామ్య విలువల జోడించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక సమస్యలున్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలన్నారు. రావాల్సిన బెనిఫిట్స్, డీఏలను విడుదల చేయాలని, పీఆర్‌సీ వెంటనే ప్రక టించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మహిళా విద్య-కుటుంబం, సామాజిక సంక్షోభం పరిష్కారాలనే అంశంపై సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అంజని, మహిళా విద్య-సాధికారత, ప్రజాస్వామిక విలువలు అంశంపై ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అసి స్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి ప్రసం గించారు. సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆదిత్య, వెంకటేశ్వర్లు, నర్మదా, సృజన, హైమావతి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, డీటీఎఫ్ జిల్లా, మండల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

రేషన్‌బియ్యం పట్టివేత: కేసు నమోదు

జడ్చర్లటౌన్, మార్చి8: మండలంలోని నసుర్లాబాద్‌లో అక్రమంగా బొలేరోలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని నసుర్లాబా ద్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఓ రేషన్ షాపు వద్ద రేషన్ బియ్యం లోడ్‌తో ఉన్న బొలేరోను గ్రామస్తులు గుర్తించారు. రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. జడ్చర్ల ఎస్సైలు జయప్రసాద్, చంద్ర మోహన్ ఘటనా స్థలానికి చేరు కొని రేషన్ బియ్యం లోడ్‌తో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసు కొని జడ్చర్ల పోలీసు స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని గుర్తించి విచారణ చేప ట్టారు. పట్టు బడ్డ రేషన్‌బియ్యం వివరాల కోసం రెవెన్యూ అధికారులను పిలిపించి వివరాలు సేకరించారు. పట్టు బడ్డబియ్యం దాదాపు 30 క్వింటాళ్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సివిల్ సప్లయ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డీటీ ఆదిత్యగౌడ్ ఫిర్యాదు మేరకు వాహన డ్రైవర్ రాజు, వ్యాపారి కురుమూర్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు. పట్టు బడ్డ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కల్వకుర్తిలోని ఓ వ్యాపారి గోదాంకు తరలిస్తున్నట్లు సమాచారం.

కౌకుంట్లలో దొంగల స్వైర విహారం

- దుకాణాల పైకప్పు రేకులు కట్‌చేసి చోరీ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 8: కౌకుంట్ల మండల కేంద్రంలో శనివారం గుర్తు తెలియని దొంగల ముఠా పలు దుకాణాల్లో చొర బడి ఇష్టం వచ్చిన రీతిలో చోరీ చేశారు. దుకాణా యజమానుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాల యానికి దగ్గరలో ఉన్న బాచీ ఏజెన్సీస్‌లోని మూడు దుకాణాల్లో శుక్రవారం అర్ధరాత్రికి గుర్తు తెలియని కొందరు దొంగలు పైకప్పు రేకులను కత్తరించి దుకా ణంలోకి దిగి, రూ.30వేల విలువైన ట్యాబ్, కొంత నగదు, విలు వైన సామగ్రిని ఎత్తు కెళ్లారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని వెంక టేశ్వర బేకరీలో కొంత నగదు, కొన్ని విలు వైన లిక్కర్ సీసాలను తీసు కెళ్లినట్లు దుకాణా యజమానులు తెలిపారు. ఈ ఘటనపై బాధితులు దేవరకద్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఘటనా స్థలంలో పంచనామా జరిపి, విచారిస్తున్నట్లు తెలిపారు.


దుకాణం పైకప్పు కట్ చేసిన దొంగలు